గాంధీచౌక్: జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత

సిరిసిల్ల రూరల్: జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

గంభీరావుపేట: మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండాకు వందనం చేస్తున్న కొండూరి రవీందర్‌రావు, నాయకులు

సిరిసిల్ల టౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శన

కలెక్టరేట్/వేములవాడ: జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి

వేములవాడ: మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు, ఉద్యోగులు

త్రివర్ణ సంబురం

- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు
- మహనీయులకు ఘన నివాళులు
- విద్యార్థుల ప్రభాతభేరి
- పాఠశాలల్లో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

జిల్లా వ్యాప్తంగా గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలతోపాటు వాడవాడలా మువ్వన్నెలా జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర పోరాటంలో అమరులైన వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలు విద్యాలయాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహనీయుల వేషధారణలో విద్యార్థులు పలు వీధుల గుండా ర్యాలీలు తీశారు. ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశంసా పత్రాలు అందించారు.

సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 15: జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారుల నృత్యాలు వీక్షకులను ఆకర్షించాయి. అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ శాఖల అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సిరిసిల్ల పట్టణ సమాఖ్య సంఘానికి ₹10 కోట్ల చెక్కు, రాజరాజేశ్వరి జిల్లా సమాఖ్య సంఘానికి ₹ 91.55కోట్ల చెక్కును అందజేశారు. ఇక్కడ ఎస్పీ అఖిల్‌మహాజన్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, చైర్‌పర్సన్ జిందం కళ, ఆర్డీవోలు, డీఎస్పీలు పాల్గొన్నారు.

- అలాగే జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, నాయకులు అగ్గి రాములు, న్యాలకొండ రాఘవరెడ్డి, బొల్లి రామ్మోహన్, గుగులోత్ సురేశ్‌నాయక్, కుంబాల మల్లారెడ్డి, వెంగళ శ్రీనివాస్, సామల శ్రీనివాస్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ ఆగస్టు 15: పట్టణంలో పండ్రాగస్టు వేడుకలను పండుగలా జరుపుకొన్నారు. న్యాయమూర్తి జ్యోతిర్మయి, రాజన్న ఆలయ ఈఈ రాజేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఆర్డీవో రాజేశ్వర్, ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, పట్టణ సీఐ వీరప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రజిత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ శరత్‌కుమార్, ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ పెంచలయ్య జెండా, సెస్ డైరెక్టర్ నామాల ఉమాతో, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంగళ శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు.

కలెక్టరేట్, ఆగస్టు 15: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా క్యాంప్ ఆఫీస్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

కోనరావుపేట, ఆగస్టు 15: మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని సంబురంగా జరుపుకొన్నారు. వేడుకల్లో తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస మూర్తి, ఎస్ఐ శేఖర్‌రెడ్డి, వైద్యాధికారి వేణుమాధవ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, కొలనూర్ పీఏసీఎస్ చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించారు. సుద్దాలలో జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలకు కచ్చకాయల మహేశ్ ₹30వేలు, నిజామాబాద్ పాఠశాలలో విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా గోల్డ్ స్మిత్ లక్ష్మీకాంత్ స్వీట్లు అందజేశారు.

వేములవాడ రూరల్, ఆగస్టు 15: వేములవాడ రూర్, అర్బన్ మండలాల్లో పండాగ్రస్టు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఎంపీడీవోలు మల్రోత్రా, శ్రీనివాస్, తహసీల్దార్లు మహేశ్, సుజాత, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజ్‌గోపాల్, సినారె కళామందిరం కళాకారుల సంఘం అధ్యక్షుడు బుగ్గయ్య, ఫర్టిలైజర్ సంఘం అధ్యక్షుడు తూం కాంతరావు జెండాను ఆవిష్కరించారు.

అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లికి చెందిన ముదిరాజ్ కులస్తులు శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. దాదాపు 20మంది యువకులు తెప్పలపై వెళ్లి జెండాను ఎగురవేశారు.

సిరిసిల్ల రూరల్/తెలంగాణచౌక్, ఆగస్టు 15: తంగళ్లపల్లి మండలంతోపాటు సిరిసిల్ల మున్సిపల్ విలీన గ్రామాల్లో వాడవాడనా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఎస్పీ అఖిల్ మహాజన్, తంగళ్లపల్లి మండల ప్రత్యేకాధికారి, ఆర్డీవో రమేశ్, ఇన్‌చార్జి తహసీల్దార్ జయంత్, ఎస్ఐ సుధాకర్, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, జీల కిషన్‌యాదవ్, 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గాంధీచౌక్, ఆగస్టు 15: జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇక్కడ సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్, జూనియర్ సివిల్ జడ్జిలు ప్రవీణ్‌కుమార్, సృజన, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, న్యాయవాదులు ఉన్నారు.

బోయినపల్లి, ఆగస్టు 15: వాడవాడలా మువ్వన్నెలా జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ పుష్పలత, ప్రత్యేకాధికారి, జడ్పీసీఈవో ఎస్ వినోద్, ఏవో ప్రణీత, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, బీసీఎం కంటి దవాఖాన వైద్య నిపుణురాలు డా బిల్ల అనూషరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్ జెండాను ఎగురవేశారు. వేడుకల్లో మాజీ ఎంపీపీ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 15: అన్ని గ్రామాల్లో పండ్రాగస్టు వేడుకలు జరుపుకొన్నారు. ప్రత్యేకాధికారి భాస్కర్, తహసీల్దార్ రామచంద్రం, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, సీఐ శ్రీనివాస్‌గౌడ్ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు ర్యాలీలు తీసి, సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తించారు.

ఇల్లంతకుంట, ఆగస్టు 15: వాడవాడనా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ ఫారుక్, ఎంపీడీవో శశికళ, ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ జెండాను ఎగురవేసి సంబురాలు జరుపుకొన్నారు. మండల కేంద్రంలో వాణినీకేతన్ విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కరీంనగర్‌కు చెందిన నారాయణ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐడీ కార్డులు, టైలు, బెల్టులు అందజేశారు.

వీర్నపల్లి, ఆగస్టు15: ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, ఎస్ఐ ఎల్లాగౌడ్, ఎంపీడీవో రఘురాం, హెచ్ఎంలు, ప్రత్యేకాధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. వేడుకల్లో అన్నిరంగాల ప్రజలు పాల్గొన్నారు.

ముస్తాబాద్, ఆగస్టు 15: తహసీల్దార్ సురేశ్‌కుమార్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఎస్ఐ గణేశ్, ప్రత్యేకాధికారి లత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పీహెచ్‌సీ వైద్యాధికారి గీతాంజలి వారివారి కార్యాలయాల ఎదుట జెండాను ఎగురవేశారు. విద్యార్థులు మహనీయుల వేషధారణలో ఆకట్టుకున్నారు. అలాగే పోతుగల్ పాఠశాలలో రెండేండ్ల పాటు ట్రైనర్ శిక్షణ కోసం వితరణ చేసిన ₹1.50లక్షల చెక్కును పాఠశాల సిబ్బందికి మాజీ సర్పంచ్ తన్నీరు గౌతంరావు అందచేశారు. అలాగే మాజీ సర్పంచ్ తన్నీరు గౌతంరావు విద్యార్థులకు స్వీటు పంపిణీ చేశారు. వేడుకల్లో మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, నాయకులు తన్నీరు గౌతంరావు, ద్యావతి పండరి, కొండని బాలకిషన్, జంగా రాజు, కావటి మహిపాల్, కోల కృష్ణ, తోట ధర్మేందర్, తదితరులు ఉన్నారు.

చందుర్తి, ఆగస్టు 15: మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ వద్ద జాతీయ జెండాను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. అలాగే ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ శ్రీకాంత్, ఏఈవో యోగేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు వారి కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

రుద్రంగి (చందుర్తి), ఆగస్టు 15: రుద్రంగి మండల వ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, ఎస్ఐ అశోక్,సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు కమలాకర్ జెండాను ఆవిష్కరించారు.

బోయినపల్లి: తహసీల్దార్ పుష్పలతకు గౌరవ వందనం చేస్తున్న పోలీసులు

ముస్తాబాద్: విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ బాపురావు, నాయకులు

సమరయోధులను స్మరించుకుందాం: కొండూరి

గంభీరావుపేట, ఆగస్టు 15: ప్రాణాలను పణంగాపెట్టి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన సమరయోధులను స్మరించుకుందామని నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం, తెలంగాణతల్లి విగ్రహం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన జెండా విష్కరణలో వేడుకలకు హాజరయ్యారు. అలాగే సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, తహసీల్దార్ భూపతి, ఎంపీడీవో రాజేందర్, ఎస్ఐ రామ్మోహన్, హెచ్ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్ఎం యూత్ ఆధ్వర్యంలో మా అనాథాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం, పండ్లు అందించారు. మహనీయుల ఆశయ సాధనకు పాటుపడుతామని పలువురు పిలుపునిచ్చారు.

సిరిసిల్ల టౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట: తహసీల్ కార్యాలయం ఎదుట జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు

వేములవాడ రూరల్: పీఏసీఎస్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ తిరుపతిరెడ్డి

ముస్తాబాద్: పోతుగల్ పాఠశాల విద్యార్థులతో పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెన్నమనేని శ్రీనివాస్‌రావు

సిరిసిల్ల టౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నృత్యం చేస్తున్న చిన్నారులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

గిరిజన ప్రతీక తీజ్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పలు తండాల్లో వేడుకలకు హాజరు

చందుర్తి: తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ఆగస్టు15: గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీక అని ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం సనుగుల అనుబంధ గ్రామమైన దేవుడితండాలో నిర్వహించిన తీజ్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తర్వాత గిరిజన యువతులతో కలిసి నృత్యం చేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు ముకుందరెడ్డి, చింతపంటి, రామస్వామి, మ్యాకల గణేశ్, ఏగోళం శ్రీనివాస్, సురేందర్‌రావు, దేవరాజు, తదితరులు ఉన్నారు.

కోనరావుపేట, ఆగస్టు 15: భూక్యారెడ్డి తండాలో తీజ్ వేడులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. గిరిజన యువతలు నారు బుట్టలను నెత్తిన పెట్టుకుని సంప్రదాయ నృత్యాలతో తరలివెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం జై సేవాలాల్ మహారాజ్ ఆలయంలో పూజలు చేశారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నరేశ్‌నాయక్ ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 15: పలు తండాల్లో తీజ్ వేడుకలు ఘనంగా జరిపారు. ఇక్కడ నాయకులు భూక్యా శంకర్‌నాయక్, అజ్మీరా మంజుల, దరావత్ కళ్యాణ్, భూక్యా దేవీలాల్, అజ్మీరా రాజునాయక్ ఉన్నారు.

లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ఆగస్టు 15: గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ దాత కొండూరి జగన్మోహన్‌రావు పిలుపునిచ్చారు. గజసింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొండూరి జగన్మోహన్‌రావు సతీమణి విజయలక్ష్మి జ్ఞాపకార్థం రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన మెమోరియల్ లైబ్రరీని గురువారం ప్రారంభించారు. పాముకాటుతో మృతి చెందిన ఆరో తరగతి విద్యార్థి కొమ్మనపల్లి బాలకిషన్ జ్ఞాపకార్థం ఉపాధ్యాయుడు ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరు విద్యార్థులకు నగదు బహుమతితోపాటు పుస్తకాలు అందించారు.

విద్యార్థులకు డిక్షనరీ అందజేస్తున్న గ్రంథాలయ దాత జగన్మోహన్‌రావు

చికిత్స పొందుతూ బాలుడి మృతి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 15: మూడు రోజుల క్రితం పాముకాటు వేయగా దవాఖానలో చికిత్స పొందుతూ బాలుడు మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే.. వెంకటాపూర్‌కు చెందిన బాజి శంకరమ్మతో రాజుకు వివాహమైంది. వీరికి ఇద్దరు కొడుకులు లక్కి(10), అఖిల్(8) ఉన్నారు. ఎనిమిదేండ్ల క్రితం అఖిల్ కడుపులో ఉన్నప్పుడే రాజు మృతి చెందగా, శంకరమ్మ తల్లిదండ్రులు పోచవ్వ–సిద్ధయ్య వద్ద ఉంటున్నది. కొద్ది రోజుల క్రితమే సిద్ధయ్య మృతి చెందాడు. శంకరమ్మకు ఇల్లు లేకపోవడంతో గ్రామంలోని ఓ ఖాళీ స్థలంలో గుడిసె వేసుకుని ఉంటున్నది. మూడు రోజుల క్రితం పాము చిన్న కొడుకు అఖిల్‌ను కాటువేసింది. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. గురువార గ్రామస్తులు చందాలు వేసుకుని బాలుడి అంత్యక్రియలు జరించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రశంసా పత్రాలు అందించారు. అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, ఏఎస్పీ చంద్రయ్యతోపాటు పలువురు అధికారులకు విప్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఇక్కడ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, తదితరులు ఉన్నారు.

- సిరిసిల్ల టౌన్, ఆగస్టు 15

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న ఏఎస్పీ చంద్రయ్య, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, ఆయాశాఖల అధికారులు

వేములవాడలో నిత్య జాతీయ గీతాలాపన

వేములవాడ, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి తెలిపారు. గురువారం కార్యాలయంలో జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడారు. ఇకపై ప్రతిరోజూ వేములవాడ పట్టణంలో ఉదయం 9గంటలకు ప్రధాన కూడళ్లలో జాతీయ గీతాలపన ఉంటుందన్నారు. విద్యార్థులు, ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. వాహనదారులు, విద్యార్థులు, పట్టణ ప్రజలందరూ ఒక నిమిషం ఆగి జాతీయ గీతాలపన చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ అన్వేశ్, వైస్ చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు.

నిత్య జాతీయ గీతాలాపనను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్లు

కోడెమొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

రాజన్న ఆలయంలో రద్దీ

వేములవాడ టౌన్, ఆగస్టు 15: శ్రావణం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం గురువారం రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు కోడెమొక్కు చెల్లించుకున్నారు. గంటల తరబడి క్యూలో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. దాదాపు 20వేలకుపైగా భక్తులు దర్శించుకోగా, రూ.18లక్షలకు పైగా ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు.